# ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు

ప్రతి ఒక్కరిని కాపాడుకుంటాం, అండగా నిలుస్తాం
పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుంది
పార్టీ కుటుంబం లాంటిది : చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలి

**కోవూరు, జూలై 11, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ముందుకు సాగాలని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కార్యకర్త ఆత్మహత్యాయత్నంపై ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కూడా హాస్పిటల్ కి వెళ్లి సదరు కార్యకర్తను పరామర్శించి అన్ని సదుపాయాలు కల్పించి వచ్చారన్నారు. కొత్తవారు పార్టీలో చేరినప్పుడు పాతవారితో సర్దుకోవడం కొంచెం ఇబ్బందిగానే ఉంటుందని, రెండు మూడు రోజుల్లో సర్దుకుంటాయన్నారు. కార్యకర్త చేసిన త్యాగాలను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోమని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని, ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యకర్త ఇమామ్ భాష కొంచెం ఎమోషనల్ అవడం వల్ల ఇలాంటిది జరిగిందని,అన్ని సర్దుకుంటున్నాయన్నారు. స్థానికంగా ఉన్న నాయకులతో చిన్న చిన్న సమస్యల కారణంగా ఇది చోటు చేసుకుందని వివరించారు. సదరు కార్యకర్తకు హార్ట్ ఆపరేషన్ కూడా తామే చేయించామని వెల్లడించారు. కాబట్టి ఏ కార్యకర్తను తక్కువ చేసి చూడడం జరగదని, ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## ప్రభుత్వ విద్యారంగానికి విశేష ప్రాధాన్యత

- విద్యాశాఖ అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, జూలై 11, ప్రభాతవార్త** ప్రాథమిక తరగతుల విద్యార్థినీ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో బడి పిల్లల ప్రావీణ్యత గురించి నిర్వహించిన పరాఖ్ సర్వేక్షన్ సర్వే, 2024 ఫలితాలపై ఉపవిద్యా శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి విశేష ప్రాధాన్యతనిస్తుందని అందుకనుగుణంగా మోడల్ స్కూల్ ఏర్పాటు వంటి చర్యలు తీసుకున్నదన్నారు. ఉపాధ్యాయులు అధికారులు అందరూ కలిసి మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల్లో గుణాత్మక మార్పు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పిల్లల విద్యా సంబంధ విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మోడల్ స్కూల్స్‌లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహ పడేవిధంగా వాటిని తయారు చేయాలన్నారు. ప్రజాభిప్రాయానికి అదే గీటురాయన్నారు. ఉపాధ్యాయులందరూ దీనిని ఒక సవాల్ గా స్వీకరించి కృషి చేస్తే ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనేక సవాళ్లతో కూడిన విద్యావ్యవస్థలో అధికారులందరూ విద్యా ప్రమాణాలను పెంచటానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని 108 పాఠశాలల్లో 3, 6, 9 తరగతులకు చెందిన 2,927 మంది విద్యార్థులు, 379 మంది ఉపాధ్యాయులు ఈ సర్వేలో పాల్గొన్నారన్నారు. ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా పిల్లలు స్వతహాగా ఈ సర్వేలో పాల్గొనేలా నిర్వహించామన్నారు. ప్రాథమిక తరగతుల నుండి ఉన్నత పాఠశాల తరగతులకు వచ్చిన విద్యార్థుల్లో కొన్ని అంశాల్లో ప్రావీణ్యత తగ్గటం గమనించా మన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులందరూ వందశాతం బడికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## టీచర్ అయ్యా.. నీ హాజరు ఎక్కడయా..?

**సైదాపురం, జులై 11, ప్రభాత వార్త** ప్రభుత్వ కొలువు.. పని చేసినా చెయ్యక పోయినా వేతనం.. ఇదే కోవలో నేటికి కొంత మంది ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు కనిపిస్తూ వస్తోంది. సమయానికి విధులకు హాజరు కావాల్సిన కొంత మంది ఉపాధ్యా యులు విధులకు హాజరు కాకుం డా అపధ్రత భావంతో వ్యవ హరి స్తూ.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు. కొన్ని ప్రాంతా ల్లో ఉపాధ్యాయులు చేయాల్సిన విధులను పక్కన పెట్టి ఇతర సొంత వ్యాపారాలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే శుక్రవారం నాడు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తోక లపూడి గ్రామ ప్రధాన పాఠశాల ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడంతో విద్యార్థులే తరగతి గుదలలో కనిపించారు. ఈ పాఠశాలలో సుమారు 13మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే విద్యార్థులు పాఠశాలలకు హాజరైనప్పటికి వారికి పాఠాలు చెప్పే టీచర్ మాత్రం విధులకు హాజరు కాకపోవడంతో విద్యాశాఖ ఏ విధంగా నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుంది. విద్యార్థులకు బోధనలు చెప్పి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన ఉపాధ్యాయులు విధులకు సమయపాలన పాటించకుండా సరిగ్గా విధులకు హాజరుకాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో బోధనలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుంది. ముఖ్యంగా సైదాపురం మండలంలో ఇద్దరు విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికి వారు నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడంతో ఉపాధ్యాయులు సరిగ్గా విధులకు హాజరుకావడం లేదని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా ఉపాధ్యాయులు నిర్లక్ష్య ధోరణితో ఉండటంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుంటే కొంత మంది ఉపాధ్యాయుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పలు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించి జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో కొంత మంది ఉపాధ్యాయులు అంతా మా ఇష్టం అంటూ వారికి నచ్చినప్పుడు పాఠశాలకు వెళ్ళడం.. తూతూ మంత్రంగా కాసేపు కూర్చొని మళ్లీ వెనుతిరుగుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి-1 దయాకర్‌రావును వివరణ కోరగా గతంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళడంతో ఆ ఉపాధ్యాయులు లేరని దీంతో చాగణం జడ్పీస్కూల్ నందు క్లస్టర్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రబాబును డిప్యూటేషన్‌పై తోకలపూడి పాఠశాలకు వేయడం జరిగిందని, విధులకు హాజరు కాకపోవడంపై విచారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సర్వేపల్లిలో వైసీపీకి మరో షాక్

**పొదలకూరు రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం ఇనుకుర్తికి చెందిన వైసీపీ కీలక నాయకులు టీడీపీలో చేరిక ఏఎంసీ డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పెద్దమల్లు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 30 కుటుంబాలు కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టీడీపీ కూటమి ప్రభుత్వ పాలన చూసి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ సాదర స్వాగతం పలుకుతున్నామన్న సోమిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో పంచాయతీ వార్డు సభ్యురాలు సూరిపాక రాగమ్మ, పద్మమ్మ, చందు, శ్రీను, కడివేటి ప్రశాంత్, హజరత్, పిల్లిపాక పెంచలయ్య, మామిడూరు బద్రీనాథ్, శేషం శివ, సూరికపాక మనోహర్, యానాదయ్య, పెద నరసయ్య, కృష్ణయ్య, రమేష్ తదితరులు.

## ఉపాధ్యాయుడికి డిఈవో ప్రశంసలు

**కలువాయి జులై 11 ప్రభాతవార్త** ఐగాట్ కర్మయోగి కోర్సులలో ప్రతిభ చూసిన కలువాయికి చెందిన ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డిని శుక్రవారం డిఇవో ఆర్.బాలాజి రావు అభినందించారు. ఉపాధ్యాయుడు వేసవి సెలవలలో 413 ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేసి జాతీయ స్థాయిలో లీడర్ బోర్డ్‌పై 10 వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఎంఈఒలతో జరిగిన సమీక్షా సమావేశంలో డిఈవో ఉపాధ్యాయుడ్ని అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు జానకిరామ్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుదీర్‌బాబు,మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

- తెలుగుదేశం పార్టీలో చేరిన జిల్లా జడ్పీ వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ
- ప్రసన్న డర్టీ కామెంట్స్‌కు నిరసనగా వైసీపీకి బైబై చెప్పి టీడీపీలో చేరుతున్న మహిళా ప్రజా ప్రతినిధులు
- మహిళలను గౌరవించలేని వైసీపీలో ఉండలేమంటూ తెగేసి చెబుతున్న వైనం
- టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిక

**కోవూరు, జూలై 11, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇందుకూరుపేట జడ్పీటీసీ శ్రీహరికోట విజయలక్ష్మీ ఆమె భర్త దాదాపు 1000 మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీలో ఇడమలేక తెలుగుదేశం పార్లీఓ చేరారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అబ్దుల్ అజీజ్ వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

**బైబై చెబుతున్న మహిళా నేతలు :** జుగుప్సాకర కామెంట్స్ నేపథ్యంలో ఇంటా బయట అప్రతిష్ట పాలైన ప్రసన్న సొంత పార్టీ మహిళా ప్రజా ప్రతినిధుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. మహిళలను అగౌవపరిచేలా మాట్లాడే ప్రసన్న నాయకత్వంలో పని చేయలేమంటూ విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం సర్పంచ్ మేకల ప్రసన్న వైసీపీకి రాజీనామా చేసి 24 గంటలు గడవకముందే.. ఈ రోజు ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికోట విజయలక్ష్మీ, వైసీపీకి రాజీనామా చేసి 1000 మంద్ధి అనుచరులతో టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం విశేష. ఈసందర్భంగా టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశంలో కార్యకర్తలకు సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి నోరు పారేసుకుంటే టీడీపీ అధినాయకత్వం అంతా ఆమెకు అండగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భార్య భారతిపై కొందరు కామెంట్స్ చేస్తే చంద్రబాబు ఖండించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. శ్రీహరికోట ప్రసాద్ కుటుంబం గత ఎన్నికల్లో వైసీపీకి ఎంతో కష్టపడి పని చేసిందన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేసిన వైసీపీ పార్టీ నాయకులు ప్రవర్తన నచ్చకే వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతుగా కొండంత అండగా పలువురు వైసీపీ మహిళా నేతలు ఆ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ, భర్త ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్‌రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు ఏ ఒక్కరు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందుకూరుపేట జడ్పీటీసీ, ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మీ, భర్త మాజీ ఎంపీటీసీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా శాసనసభ్యురాలు అన్న గౌరవం కూడా లేకుండా సభ్యత సంస్కారాలు మరిచి ప్రసన్న మాట్లాడిన మాటలకు నిరసనగా తాము ప్రశాంతమ్మ వద్దకు వచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పని చేస్తామని స్పష్టం చేశారు. తాము పార్టీ మారక ముందు నుంచే వైసీపీ నాయకులు తమను ట్రోల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పని చేశామన్నారు. తనది అమ్ముడుపోయేచరిత్రకాదన్నారు. గతంలో టీడీపీ నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలను వైసీపీలోకి తీసుకున్న ప్పుడు ఎంతిచ్చి కొన్నారో ప్రసన్న సమాధానం చెప్పాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, పార్టీ అబ్జర్వర్ పుల్లా రెడ్డి, ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు పవన్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం

- రాష్ట్రష పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కార్పొరేసన్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష
- త్వరలో 830 కోట్ల రూపాయలతో కార్పొరేషన్‌కు అభివృద్ధి పనులు
- అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు
- నగరంలోని 13 హైస్కూల్లు వీఆర్సీ తరహాలో ఆధునికలిస్తాం
- ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో సిటీ టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటిక ఇఅటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాళ్లలో కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నెల్లూరు నగర కార్పొరేషన్లలోనే 830 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైన్లలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటికి అన్ని పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. సిటీలోని 13 హైస్కూల్స్‌ను డిసెంబర్ కల్లా వీఆర్‌సీ తరహాలోనే ఆధునీకరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. 9వ డివిజన్లో 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు చేస్తామని అదే విధంగా అల్లీపురం డంపింగ్ యార్డులో అన్ని హంగులతో పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. పినాకినిలో వాటర్ స్పోర్ట్స్ ఆక్రమిస్తే తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రెవెన్యూ క్రీడలు ప్రారంభం

- క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి కలెక్టర్ ఆనంద్
- జిల్లా రెవిన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 రోజులు పాటు క్రీడాపోటీలు
- క్రీడాజ్యోతిని వెలిగించిన కలెక్టర్, ప్రధాన న్యాయమూర్తి లాంఛనంగా పోటీలను ప్రారంభం

**నెల్లూరు కలెక్టరేట్, జ్యూలై 11, ప్రభాతవార్త** రెవెన్యూ క్రీడలను ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 10వ జిల్లా రెవెన్యూ క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు జిల్లా రెవిన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు అంశాల్లో క్రీడాపోటీలు జరగనున్నాయి. జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతాకావిష్కరణ చేశారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. తొలుత క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్‌గా అతిథులకు గౌరవవందనం చేశారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించిన కలెక్టర్, ప్రధాన న్యాయమూర్తి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన సర్వీసులో తూర్పుగోదావరి జిల్లాలో పనిచేసినప్పుడు రెండుసార్లు రెవెన్యూ క్రీడల్లో పాల్గొన్నానని, ఇప్పుడు మూడోసారి నెల్లూరులో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. నిత్యం పనిఒత్తిడి, సమయానికి భోజనం కూడా లేకుండా రెవెన్యూ ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వుంటుందని, ఈ క్రీడలతో కాస్త మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ మూడురోజులు రెవెన్యూ ఉద్యోగులకు ఎటువంటి సమావేశాలు, టెలీ కాన్ఫరెన్సులు, వీడియోకాన్ఫరెన్సులు ఏమీ పెట్టడం లేదని, ఉద్యోగులందరూ ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ వారంలో కనీసం మూడురోజ్కులైనా క్రీడలు, వ్యాయామంపై దృష్టిపెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికే రెవెన్యూ వ్యవస్థ తలమానికమన్నారు. దేశానికి తలసరి ఆదాయాన్ని చేకూర్చే శాఖ రెవెన్యూ శాఖ అని, ప్రజలకు ఆపదలొచ్చినా, విపత్తులొచ్చినా ముందుగా కనిపించే వ్యవస్థ రెవెన్యూవ్యవస్థ అని రెవెన్యూ శాఖ గొప్పతనాన్ని కొనియాడారు. సమాజంలో ప్రజలకు దగ్గరగా పనిచేసే ఉద్యోగులు రెవెన్యూ ఉద్యోగులని, వారి కోసం ప్రత్యేకంగా ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం చాలా మంచి నిర్ణయమన్నారు. ఈ క్రీడల స్ఫూర్తితో న్యాయశాఖలోని ఉద్యోగుల కోసం కూడా క్రీడలను నిర్వహించేందుకు ఆలోచన చేస్తామన్నారు. ఇంత గొప్పగా ఈ క్రీడలను నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మానిసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం క్రీడలతో సాధ్యమని, రెవెన్యూ ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధానన్యాయమూర్తి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వాలీబాల్ గేమ్ ఆడి ఉద్యోగుల్లో జోష్ నింపిన కలెక్టర్, జేసీరెవెన్యూ క్రీడల్లో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వాలీబాల్ పోటీలను ప్రారంభించి కాసేపు సరదాగా ఆడారు. వీరి ఆటతీరును చూసిన రెవెన్యూ ఉద్యోగులు ఆశ్చర్యపోయారు. కలెక్టర్, జేసీ అద్భుత క్రీడాప్రతిభను చూసిన ఉద్యోగులు చప్పట్లతో తమ హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. అనంతరం పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, నెల్లూరు, కావలి ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, అసోసియేషన్ సభ్యులు, కావలి, నెల్లూరు, ఆత్మకూరు, కందుకూరు డివిజన్ల రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

**కావలి రూరల్, జులై 11, ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై ఇటీవల కోవూరు మాజి శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగ కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలికి చెందిన మహిళా నాయకురాళ్ళతో ఆమె నివాసానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగ ఎమ్మెల్యే దగ్గుమాటి మాట్లాడారు. మహిళలంటే వైసిపి నేతలకు గౌరవం లేదన్నారు. పూజించాల్సిన మహిళలను నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి నల్లపరెడ్ల కుటుంబానికి కళంకం తెచ్చారన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలగూర్చి మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర విలేఖర్లు ప్రస్తావిస్తే కనీసం స్పందించలేదన్నారు. కేవలం జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర మార్కులు కొట్టేందుకే వైసిపి నేతలు ఇష్ట ప్రకారం మాట్లాడుతున్నారన్నారు. సభ్యసమాజం తలదించుకునేల ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వున్నాయని ఆవ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. సారా ఉద్యమం వున్నిన నెల్లూరు జిల్లానుంచే వైసిపి నేతలు దుర్మార్గాలకు చరమగీతం పాడుతామన్నారు. మాజి మున్సిపల్ చైర్మన్ పొతుగంటి ఆలేఖ్య,కావలి పట్టణ మహిళాధ్యక్షురాలు అర్షియాబేగం,టిడిపి నేయకులు తిరివీది ప్రసాద్,సురే శ్రీనివాసులరెడ్డి,తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో యూరియా కొరత తీర్చాలి

**ఆత్మకూరు,జులై11,ప్రభాతవార్త:** ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ ని శుక్రవారం రైతు సంఘ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 32 గ్రామాలకు ఈ సొసైటీ ప్రాతిని ధ్యం వహిస్తుందని , రైతులకు పలు రకాల సేవలను అందించేలా ఈ సొసైటీ ఉందన్నారు. ఎరువులు, పురుగు మందులు, ధాన్యం సేకరణ , రైతులకు రుణాలు అందించేలా ఈ సొసైటీ ఉందన్నారు.సుమారు 3వేల మంది రైతుల సభ్యత్వం కలిగి ఉందన్నారు.ఈ సొసైటీకి ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సమయంలో నామినేటెడ్ చైర్మెన్, కమిటీ సభ్యులను నయిమస్తారన్నారు. కోట్ల రూపాయల లావేదేవలు జరిగే ఈసొసైటీలో జూన్ నెల నుంచి ఇప్పటివరకు కేవలం 300మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫఱా చేశారు. ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, సంగం, చేజర్ల మండలాల లోని పలు గ్రామాల రైతులు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీలో సభ్యులుగా ఉన్నారన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధరలేదని, ప్రభుత్వం సరిగా కొనుగోలు చేయడం లేదన్నారు. ఒక ఎకరాకి 4కట్టల యూరియా వేయడం సాంప్రదాయకంగా రైతులు అలవాటు చేసుకున్నారని, ప్రభుత్వ అధికారులు మాత్రం ఒక ఎకరాకు రెండున్నర కట్టలు యూరియా సరిపోతుందని రైతు సంఘం నాయకులకు తెలియజెప్పారు. రైతులు అగిడినంత యూరియాను ఇవ్వలేక అశాస్త్రీయమైన విధానాన్ని అవలంభించడం సరికాదన్నారు. సుమారు 30కిలోమీటర్ల దూరం నుంచి వ్యవసాయ పనులను నిలుపుకొని ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స సొసైటీకి యూరియాకోసం వస్తే కవేలం 5ఎకరాలు, 10 ఎకరాలు వేసుకున్న రైతులకు 3బస్తాల యూరియాను ఇస్తున్నారన్నారు. ఆతక్కువ యూరియాను తీసుకునేందుకు కూడా రైతులు క్యూలో నిలుచున్నట్లు నిలబడి ఒకరినొకరు నెట్టుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తుడడం వ్యవసాయం పట్ల రైతాంగం పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 8లక్షల ఎకరాల వరిసాగుచేస్తున్నారని అయితే ఈ ఎడగారు సమయంలో కేవలం 3.5లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తామని ఐఎబి సమావేశంలో శాసనసభ్యులు , మంత్రి ప్రకటించారు.వారు ప్రకటించిన మేరకు ఎరువులు, పురుగుమందులు అందించాల్సిన పరిస్థితి ఉంది. కానీ వ్యవసాయాధికారులు మాత్రం గ్రామీణ స్థాయిలో ఎటువంటి బాధ్యతల తీసుకోవడం లేదని జిల్లా అధికారుల మీదకు నెట్టడం పరిపాటైందన్నారు. మంత్రి, జిల్లా అధికారులు జోక్యం చేసుకలొని వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు అండగా నిలవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్కుప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపవుట్ చిల్డ్రన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**– రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ బత్తుల పద్మావతి**

**ఆత్మకూరు,జులై11,ప్రభాతవార్త:** రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ బత్తుల పద్మావతి ఆత్మకూరులోని ఎపిఆర్ఇఐఎస్ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ముందుగా విద్యార్థులతో ముఖా ముఖి సంభాషించారు. వారి నుండి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్స్, విద్యార్థుల అటెండెన్స్‌ను , ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాపవుట్ చిల్డ్రన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక బాల బాలికలు తప్పనిసరిగా స్కూల్ జీవితాన్ని అనుభవించాలని దానికి సిబ్బంది చేయాలని ప్రిన్స్‌పాల్‌ను ఆదేశించారు.మెనూ రిజిస్టర్ ప్రనకారం ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి హక్కులకు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. పాఠశాల తరగతి గదులు , ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో ముఖా ముఖి గా సంభాషణంచి వారి నుండి కొన్ని సజెక్టులకు తగినంత మంది ఉపాధ్యాయులు లేరని , పాఠశాల ప్రాంగణంలో డంపింగ్ యార్డ్, బరియల్ గ్రౌండ్ ఇబ్బందికరంగా ఉందని, డ్రైనేజీ వాసన అసౌకర్యంగా ఉందని విద్యార్థులనడి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్థాలు వండి పెట్టించాలన్నారు. స్కూల్ కంప్లయింట్ బాక్స్‌ను ప్రహరీక్లబ్, ప్రొటెక్షన్ కమిటీ లాంటి కమిటీలు నిర్వహించడలేదని, కావున కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తరగతి లో 1098టోల్‌ఫ్రీ నెంబర్‌ను ప్రదర్శించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. బాల బాలికలు ఉన్నత శిఖరాలనున అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో జిసిడిఒ , సిబ్బంది పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఆశావర్కర్స్ యూనియన్

**కావలి,రూరల్,జులై11,ప్రభాతవార్త:**ఆశావర్కర్స్ యూనియన్ ఏర్పడి 20ఏళ్ళు పూర్తయిందని అప్పట ినుంచి నేటివరకు ఆశావర్కర్స్ సమస్యలమీద అలుపెరగని పోరాటాలు చేస్తున్నామని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్వి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ తెలిపిం ది.ఎపి ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ మూడవ మహా సభ కార్యక్రమం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎస్‌వసుంధర అద్యక్షతన శుక్రవారం జరిగింది.ఈసందర్భంగ అన్నపూ ర్ణమ్మ మాట్లా డారు.పాలించే ప్రభుత్వాలు పనులు ఎక్కువ చేయించుకుం టున్నారని వేతనాలు తక్కువ ఇస్తున్నారని తెలి పారు.ఆశావర్కర్లకు నెలకు 10వేల రూపాయల వేతనంయిస్తు పనిభారం మాత్రం ఎక్కువ పెంచారని ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు ఏరియా సమస్యలతో సతమతమౌతున్నారని వీరికి కనీస వేతనాలు ప్రభు త్వం ఇవ్వడంలేదని ఇది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు.విధి నిర్వహణలో అనారోగ్యంతో ఎంతో మంది చనిపోయారని వీరి సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటాలు కొనసాగి స్తామని తెలిపారు.పోరాటాల ద్వారానే ప్రభుత్వాలపై వత్తిడితెచ్చి పరిష్కరిం చుకుంటామని తెలిపారు.ఇం దుకు ఆశావర్కర్లు జరగబోయే పోరాటాలలో ఐక్యంగ పోరాడాలని పోరాడి మన సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచల య్య,టి వసుందరాదేవి,ఎస్ గాయత్రీలు మాట్లాడారు .ఆశావర్కర్ల యూని యన్ నూతన కమిటిని ఎన్నుకు న్నారు. గౌరవఅద్యక్షుడిగ పసుపులేటి పెంచలయ్య, అద్యక్షులుగ ఎస్ గాయ త్రి,ప్రధానకార్యదర్శి టి వసుం దరాదేవి,సహాయ కార్యదర్శిగ గిరేషమ్మ,కమిటి సభ్యులుగ ఇ అన్నమ్మ,సిహెచ్ వరలక్ష్మి,సిహెచ్ సౌందర్య ,ఎం రోజ,పి సుమతి,శ్రవంతి,డి హజరత్తమ్మలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు.

## నేడే విద్యుత్ మరమ్మత్తులు కారణంగా సరఫరా నిలిపివేత

**తోటపల్లిగూడూరు, జులై 11, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలం కోడూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నరుకూరు పోట్లపూడి, చింతో పు,ముంగల, దొరువుచిన్న, చెరుకూరు, కొత్తపాలె, చెన్నపల్లిపాలెం ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మత్తుల కాం ణంగా సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహనీయుల చిత్రపటాలకు ఘన నివాళులు

**కోవూరు జులై 11 ప్రభాతవార్త :** కోవూరు లోని మండల పరిషత్ సమావేశ మంది రంలో శుక్రవారం పంచాయతీరాజ్ వ్యవస్థ దానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటస్వామి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో

## " ఆషాడ మాస సారె " సమర్పణ

బుచ్చి జులై 11 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి " ఆషాడ మాస సారె " సమర్పణ కార్యక్రమం ఈనెల 10 నుండి 24 వరకు జరగనున్నట్లు ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ముత్తైదువులు ఆషాడం సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. మహిళలు వారి శక్తి కొలది అమ్మవారికి పసుపు, పూలు,కుంకుమ, పండ్లు, గాజులు, స్వీట్, తమలపాకులు, వక్కలు, ఎండుకొబ్బరి, ఉప్పు,కందిపప్పు బియ్యం,కూరగాయాలు, నెయ్యి,తిలకం, దువ్వెన, అద్దం పౌడర్, పలు రకాల వస్తువులు సమర్పించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఆషాడ మాసం సందర్భంగా ఆలయం నందు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించుట జరిగినది. సాయింత్రం సామూహిక కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారు ప్రత్యేక పల్లకి సేవలో ప్రాకారోత్సవంలో భక్తుదకు దర్శనం ఇచ్చారు.

## ఉదయగిరిలో దారుణ హత్య

**ఉదయగిరి,జులై 11, ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఉదయ గిరి ఆల్కైర్ ఫంక్షన్ హాల్‌లోహమీద్‌హత్య అతనిపై ఇద్దరు యువకులు ఇనపరాడులతో కత్తులతో దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే హమీద్ అనే యువకుడుమృతి అనంతరం ఆల్కైర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణఆర్థిక వ్యవహారంలో వివాదాలు. విచారిస్తున్న పోలీసులు.

## బర్రెలు ని డీకున్న మోటార్ బైకు

**ఒకరు మృతి – ఒకరికి గాయాలు**

**సీతారామపురం జులై 11 ప్రభాతవార్త :** సీతారామ పురం జాతీయ రహదారి 167 బి ెలో ్ మోటారు బైకుపైన గురువారం రాత్రి వెళుతుండగా బర్రెలు అడ్డురావడంతో వాటిని ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలలోకి వెళితే సీతారా మపురం మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి సురేష్, వినోద్ అనే వారు కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తుండే వారు.పని నిమిత్తం మేస్త్రి మాటా ్లడి సిఎస్ పురం నుండి సీతారామపురంకి గురు వారం రాత్రి మోటార్‌బైకుపై తిరిగి వస్తుండగా రోడ్డుపైన అకస్మికంగా బర్రెలు అడ్డురావడంతో వాటిని ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.క్షత గాత్రులను నెల్లూరుకి తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుప తికి తరలించారు.అయితే చికిత్స పొందుతు గొల్లపల్లి సురేష్ (32 )అనే వ్యక్తి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి బార్య 5గురు కుమార్తెలున్నారు.వినోద్‌కి తీవ్ర గాయాలతో చికిత్స పొందు తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనతో సోంపల్లి గ్రామంలో విషాద చాయలు అలము కున్నాయి.

## ప్రసన్న క్షమాపణ చెప్పాలి

**– సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ**

**నెల్లూరు సిటీ, జూలై 11, ప్రభాతవార్త :**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగతంగా సంస్కారహీనంగా మాట్లాడిన మాజీ మంత్రి ప్రసన్ కుమార్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. నెల్లూరులోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరుసార్లు గెలిచానని చెప్తున్న ప్రసన్న కనీసం భాషను కూడా అదుపులో పెట్టుకోలేదన్నారు. ప్రసన్న బాష పట్ల ప్రతి ఒక్కరు చీదరించుకుంటున్నారన్నారు. ప్రసన్న ఆరుసార్లు గెలిస్తే మూడుసార్లు ఉప ఎన్నికల్లో సానుభూతితోనే గెలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రసన్న ఎమ్మెల్యేగా ఉన్న ప్రతిపక్షంలో ఉన్న దళిత అధికారులను టార్గెట్ గా చేసుకొని పలు ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు ఎస్సీ, ఎస్టీ సేవా సమితి అధ్యక్షుడు కాకి శ్రీనివాసులు మాట్లాడుతూ విపిఆర్ దంపతులు ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అలాంటి వారి పట్ల ప్రసన్న దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రసన్న పై మాజీ ముఖ్యమంత్రి జగన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు పలిగిలి చిన్నయ్య, ఆనందరావు, రియాజ్, దాసు, డానియల్, కోటి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదన్‌ను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ బి. పద్మావతి

**నెల్లూరు సిటీ, జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ బి. పద్మావతి నెల్లూరులో ఉన్నటువంటి బాలసదన్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బాలసదన్‌లో ఉన్నటువంటి పిల్లలతో మాట్లాడారు. పిల్లల సంరక్షణ గురించి వారి రోజువారి ఏర్పాటు చేసిన మెనూ చాట్‌ను గురించి, చదువుకునే విధానం గురించి పిల్లల నుండి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా బాలసదంలో ఉన్నటువంటి బి. చెంచమ్మ అనే అమ్మాయిని సెల్ ఫోన్ దొంగతనం చేసిందని పక్కింటి వారు తెలిపారు. పద్మావతి ఆ పాపను పరామర్శించి మెడికల్ రిపోర్ట్స్ అన్ని తనిఖీ చేసి మంచి బలమైన ఆహారాన్ని అందించమని బాలసదంలో ఉన్న సూపరిండెంట్‌కి, సిబ్బందికి తెలియజేసారు. బాలసదంలో ఉన్నటువంటి ఫిర్యాదు పెట్టెలను బాలసదన్‌ల్లో ఉన్నటువంటి రికార్డ్స్ అన్నిటిని తనిఖీ చేసారు. బాలసదనలో కెపాసిటీ 50 మందికి ఉంది కాబట్టి ఆడపిల్లల్ని ఆదరణ లేని పిల్లలని, నిర్లక్ష్యానికి గురి అయిన పిల్లలను ఈ హోమ్‌లో చేర్చుకోమని సూపరింటెండెంట్‌కి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత, ఐసిపిఎస్ సిబ్బంది, బాల సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రొట్టెల పండుగ ప్రశంసలందుకున్న పోలీస్ శాఖ

**నెల్లూరు క్రైమ్, జూలై 11, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గా, స్వర్ణాల చెరువు లో అట్టహాసంగా జరిగిన రొట్టెల పండుగ బందోబస్తులో నెల్లూ రు పోలీసుల సేవలను ఉన్నత ాధికారు లతో పాటు యాత్రికులు స్థానికులు అభినందిస్తున్నారు. జిల్లా యస్.పి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య ఆధ్వర్యంలో, పోలీసు బందోబస్తు నడుమ భక్తుల మనోభావాలకు అనుగుణంగా, 5 రోజులు పాటు జరిగిన రొట్టెల పండుగ నిఘా నీడలో అన్ని విభాగాలను సమన్వయము చేసుకుంటూ ఎలాంటి చిన్నపాటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1800 మందితో బందోబస్తు విజయవంతంగా నిర్వహించారు. జిల్లా యస్.పి. ముందుచూపుతో లక్షల మంది భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసిన డ్రోన్, సిసి టివి పుటేజిల ద్వారా బందోబస్తును అనుక్షణం పరిశీలిస్తూ, రద్దీకి అనుగుణంగా సిబ్బందికి సూచనలు చేయడం సత్ఫలితా లనిచ్చింది. షిఫ్ట్‌లకు అతీతంగా ఐదు రోజులు 24/7 బేసిస్‌లో సేవలు అందించిన సిబ్బంది సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాన దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, బోటింగ్ పాయింట్, పార్కింగ్ మరియు ట్రాఫిక్ పాయింట్‌లను సమన్వయ పరుస్తూ, అన్ని సెక్టార్‌లలోని భక్తుల తాకిడిని పద్ధతి ప్రకారం నియంత్రణలో ఉంచుతూ సమర్ధవంతంగా బందోబస్తు నిర్వహించడం విశేషం. మానవతా దృక్పదంతో విధులు నిర్వహించి సుమారు 200 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు చేర్చడాంతో పాటు వృద్ధులకు, దివ్యాంగులకు దర్గా దర్శనం, రొట్టెల మార్చిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు సజావుగా జరిగేటట్లు సేవలు అందించిన నెల్లూరు పోలీసులను నగరవాసులందరూ అభినంది స్తున్నారు. దొంగతనాలు తదితర నేరాలను అరికట్టే క్రమంలో చేపట్టిన ముందస్తు చర్యలు అభినంద ్నీయంగా ఉన్నాయని దర్గా మేనేజ్మెంట్ అభిప్రాయపడింది. డైవర్షన్ పాయింట్స్, మేజర్, మైనర్ పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ జంక్షన్ పాయింట్స్, సాధారణ ట్రాఫిక్ రెగులేషన్ పాయింట్ లలో సుమారు 12,000కు పైగా యాత్రికుల వాహనాలను ట్రాఫిక్ సమస్య లేకుండా పార్కింగ్ చేశారు. ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటుతోనే ట్రాఫిక్ సమస్య నివారించగలిగారు .ప్రముఖుల రాకపోకలు, అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్.ఒ.పి లచే ముమ్మర తనిఖీలు చేస్తూ ప్రజలకు భరోసా కల్పించిన నెల్లూరు పోలీసులు కృతకృత్యుల య్యారు. ఓపిక, విచక్షణ, సమయ పాలనతో బందోబస్తు విధులు నిర్వహించిన సిబ్బంది నుండి అధికా రుల వరకు ప్రతి ఒక్కరికీ ఎస్పీ అభినందనలు తెలిపారు. మొత్తం బందోబస్త్ సిబ్బందికి అనుకూలంగా వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేసిన యస్.పి.కి సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణ విద్యాసంస్థల్లో ఘనంగా క్యాబినెట్ ఎన్నికల నిర్వహణ

**నెల్లూరు,జులై 11 ప్రభాతవార్త విద్య :** నగరంలోని స్థానిక వివిధ ప్రాంతాల్లోని నారాయణ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు ఎన్నికలు, ఓటుహక్కు వినియోగం పై అవగాహన కల్పించేదుకు నమూనా క్యాబినెట్ ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్టోన్‌హౌస్‌పేటలోని నారాయణ పాఠశాలలో ఎజిఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్యలు పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే రామలింగాపురంలోని నారాయణ ప్రధాన పాఠశాలలో క్లసర్ట్ ప్రిన్సిపాల్ నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలోహెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్స్, తరగతుల లీడర్ల ఎంపికలను ఎన్నికలను నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడు తమ విద్యాసంస్థల్లో గత 18 సంవత్సరాలుగా ఈ నమూనా ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో ఓటుహక్కు వినియోగం , రాజ్యాంగపై అవగాహన, ఎన్నికల నియమావలి వంటివి తెలిపేందుకు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఏజిఎంలు , ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలి

**– నిందితులను వెంటనే అరెస్టు చేయాలి– మహిళా నేతల డిమాండ్**

**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇది స్వామ్యమని తెలియక తన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని , రానున్న రోజుల్లో ప్రజలే దీనికి గతిన గుణపాఠం చెబుతారని వైసీపీ మహిళా నాయకులు ఘాటుగా విమర్శించారు. కోవూరులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పా టు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రిగా ఆరు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అహంకార పూరితమైన మాటలు ఎమ్మెల్యే మా ట్లాడుతున్నారని, ఇది రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అవగాహన అవుతుందన్నారు. ఇది రాచరిక పాలన కాదని, ప్రజాస్వామ్యమని దీనిపై ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై రాత్రివేళ టీడీపీ గూండాలు దాడి చేసి కనీవినీ ఎరుగని రీతిలో ధ్వంసం చేయడం రాక్షస పాలన గుర్తుకు వస్తుందన్నారు. ఇప్పటికైనా కోవూరు ఎమ్మెల్యే .. మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఇష్టాను సారంగా మట్లాడడం మానుకోవాలని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసేలా పోలీసులు చొరవ తీసుకోవాలన్నారు. గతంలో ఇదే తెలుగుదేశం పార్టీ నాయకుడు బండారు సత్యనారాయణ ఆనాటి పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాపై మాట్లాడిన భాష రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ విధంగా ఒక మహిళ పట్ల వ్యక్తిగతంగా మాట్లాడిన సత్యనారాయణపై అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనుకుంటే ఏమై నా చేసేవారని ఆయన మాత్రం ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించారని ఈ సందర్భంగా మహిళా నేతలు గుర్తుకు తెచ్చారు. జిల్లాలో ఒకే ఒక మహిళా ఎమ్మెల్యే ఉందని, మహిళలకు మేలు జరుగుతుందని అను కున్నామని, పేరులో ప్రశాంతి ఉందే తప్ప చర్యల్లో మాత్రం అశాంతి ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన తీరు మార్చుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేలా ముందుకు సాగాలన్నారు.

**– బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి** ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి ఐదు రోజులు కావస్తున్నా ఇంత వరకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నిందితులను అరెస్టు చేయకపోవడంతో వైసీపీ మహిళా నాయకులంతా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా స్థానిక ప్రధాన రహదారిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ మహనీయుడన్నా తెలుగుదేశం పార్టీ వారికి బుద్ధి చెప్పే లా చూడాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీసునంద, అధికార ప్రతినిధి మల్లి నిర్మల, అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వెంకట జ్యోతి, కొడవలూరు ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, సంపూర్ణ, షకీల, ప్రవళ్లిక, ఉమా, సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

## అభివృద్ధి సంక్షేమం టీడీపీ పాలనలోనే

**కోవూరు జూలై 11 ప్రభాతవార్త :** రాష్ట్రం అన్ని రంగా ల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతు న్నా రని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం మోడేగుంట వేగూరు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామాల్లో భాగంగా పింఛణ్ పెంపుదల, దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. రైతులను ఆదుకునేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కూడా రోడ్ల అభివృద్ధికి దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పల్లె పండుగ పేరిట రాష్ట్రాన్ని గుంతల ఆంధ్రప్రదేశ్గఆ మార్చారన్నారు. ముఖ్యంగా విద్యావిధానంలో మంత్రి లోకేష్‌బాబు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. రానున్న రోజుల్లో మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేయనున్నారన్నారు. పార్టీలోని నాయక

## బదిలీపై వెళ్లిన, వచ్చిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**వింజమూరు, జులై 11, ప్రభాతవార్త :** వింజమూరులోని పాతూరు మండల పరిషత్ ఆదర్శ పాఠశాల నందు పని చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు కే.వెంకట సుబ్బయ్యని, ఉపాధ్యాయుని జేజి శైలజని ఇటీవల పాఠశాలకి బదిలీపై నూతనంగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసరావుని, ఉపాధ్యాయులు ఎస్‌జీ షఫీ అహ్మద్ పాఠశాల ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, పి.కొండారెడ్డి, ఏ. చంద్రన్, విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, పి.కొండారెడ్డిలు మాట్లాడుతూ గతంలో మా పాఠశాలలో పని చేసి ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు కొనియాడదగినవని తెలిపారు. నిరంతరం విద్యార్థులకు విద్యాబోధనతో పాటు పరిసర విజ్ఞానాన్ని కూడా అందించడంలో ముందుండే వారు అన్నారు. అదే విధంగా ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన టి.శ్రీనివాసరావు అదే విధంగా విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచించి కృషి చేయగలరనిఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.చంద్రన్, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త-వైద్యం :** డ్రైడే డ్రైడే సందర్భంగా జేవీఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని లేక్ వ్యూ కాలనీ ఆరవ వీధి ప్రాంతంలో నెల్లూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి, జిల్లా మలేరియా అధికారిణి పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత, కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. డ్రైడే డ్రైడే ఆవశ్యకత, వెక్టారన కంట్రోల్, హైజీన్ అప్లో కొత్త ఇష్యూ ప్రతి వారంలో సోమ, మంగళ వారాలలో రైజ్ చేయాలని తెల్పుట జరిగింది. వర్షం పడినప్పుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెందుతూ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్నందున లార్వా సర్వే ఖచ్చితంగా నాణ్యతతో చేయాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి ఈ.హుస్సేనమ్మ క్షేత్ర స్థాయిలో తీసే రక్తపూత నమూనాలను ల్యాబ్‌కు సకాలంలో ఇవ్వాలని తెలియజేశారు. మలేరియా మాసోత్సవంలో భాగంగా మలేరియా వ్యాధి గురించి నివారణ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జేవీఆర్ కాలనీ పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునావు, సీఓకే వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ కే.రమణి, ఏఎన్ఎం మంగమ్మ, ఆశాలు అనూష, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

**వింజమూరు, జులై 11, ప్రభాతవార్త :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వింజమూరులోని డాక్టర్ మాశిలామణి వైద్యశాల నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత డీఎంఅండ్‌హెచ్‌ఓ వైద్యాధికారి మాశిలా మణి మాట్లాడుతూ ప్రపంచ జనాభా రోజు రోజుకు పెరుగుతుందని, జనాభా పెరుగుదల వల్ల అనేక అనార్థాలు తలెత్తుతున్నాయని అన్నారు. కుటుంబ నియంత్రణపై ముఖ్యంగా వెనుకబడిన కుటుంబాలలో కుటుంబ నియంత్రణపై అవగాహన లేకపోవడం స్త్రీలలో ఎక్కువగా కుటుంబ నియంత్రణ, శస్త్ర చికిత్సలు తాత్కాలిక పద్ధతులు వాడుతున్నారన్నారు. మగవారు వేసక్టమీ ఆపరేషన్‌కు ముందుకు రాకపోవడం, బాల్య వివాహాల వలన కొన్ని వర్గాలలో మగవారు ఇద్దరు మగ్గురుని వివాహమాడడం దేశ యొక్క సుస్థిరతపై జనాభా ప్రభావం ఎక్కువగా ఉండుట జరుగుతుందని అన్నారు. సమాజంలో అందరికి విద్య నిరక్షరాస్యతపై అవగాహన కల్పించడం ఆరోగ్యంపై ప్రభుత్వాలు రాష్ట్ర జాతీయ గ్రామ ప్రాంతాలలో పట్టణాల వరకు అందరికి సమపాళ్లలో ప్రోత్సాహాలు పరిశ్రమలు అందరికి ఉచిత విద్య కల్పించడం సుస్థిరతను కల్పించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, పీఆర్‌ఓ హెప్సిబా, శాలిని, ప్రేమలీల, సుజిత్, శాంతి, దీనా తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**వింజమూరు, జులై 11, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకావారి పాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పరిపాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివ రాలు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలిపారు. ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా ఈ ప్రభుత్వం నిలుస్తుందని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, చేబ్రోలు వసంతరావు, ఎంఎస్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జి.వెంగయ్య, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ షరీఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ భాషా, వింజమూరు పట్టణ అధనయక్షులు కోదూరు నాగిరెడ్డి, భోజనపు ఆనంద్, గోస్, మహేష్, పి.అంకయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులచే టాయిలెట్‌ల నిర్మాణం

**కావలి రూరల్, జులై 11, ప్రభాతవార్త :** డాక్టర్ లక్ష్మీకృష్ణారావు విశ్వోదయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో టాయిలె ట్లను లక్షా యాబ రెండువేల రూపాయలతో నిర్మించారు. ఈ టాయి లెట్లను పూర్వ విద్యార్థి శివరామకృష్ణారెడ్డి పాఠశాల కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డిలు ప్రారంభించారు .ఈసందర్భంగ విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాల పేరెంట్స్ కమిటి కోఆప్షన్ సభ్యులు ఎం మాల కొండారెడ్డి మాట్లాడారు.విశ్వోదయ పూర్వ విద్యార్థులైన 1974,75 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు టాయిలెట్‌ల సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. విశ్వోదయ పాఠశాల గత చరిత్ర చాలా గొప్పదని గతంలో ఈపాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో మొదటిర్యాంక్ సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చారన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాథ్ చౌదరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరలకు అమ్మినా, బిల్లులు ఇవ్వకపోయినా చర్యలు తప్పవు : ఎఓ జహీర్

**కలిగిరి, జూలై11, ప్రభాతవార్త;** ఎరువుల దుకాణదారులు అడిగిన రైతులకు లేదనకుండా యూరియా సరఫరా చేయాలని కలిగిరి మండల వ్యవసాయాధికారి షేక్ జహీర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కలిగిరిలోని ఎరువుల దుకాణాలను ఏఓ తనిఖీలు చేసి అన్ని షాపుల్లోనూ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ కలిగిరిలోని ఎరువుల దుకాణాలల్లో ప్రస్తుతం 71.685టన్నుల యూరియా అమ్మకాలకు శిద్దంగా ఉందన్నారు.ఎరువుల షాపు డీలర్లు యూరియా కావలసిన రైతులకు యంఆర్‌పి రేట్లకే అందజేయాలన్నారు. యంఆర్‌పి రేట్లకన్నా అధికంగా అమ్మినట్లు తెలిసినా,ఎరువులుకొన్న రైతులకు బిల్లులు ఇవ్వకున్నా అలాంటివారిపై చర్యలు తప్పవన్నారు .అదేవిదంగా యూరియా అవసరమైన రైతులు వ్యవసాయాదికారులను సంప్రదిస్తే యూరియా ఇప్పించడం జరుగుతుం దని ఏఓ తెలిపారు.

## చిలకపాటికీ అభినందనల వెల్లువ

**బిట్రగుంట జులై 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం లోని నాగులవరం సహకార సొసైటీ సంఘము అధ్యక్షులు గా నియమితులయిన బోగోలు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిలకపాటి వెంకటేశ్వర్లు ను శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. టీడీపీ మండల కార్యాలయం లో పార్టీ మండల కన్వీనర్ ఎం.నాగేశ్వరావు, పార్టీ శ్రేణులు,పలువురు అధికారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలి

**కోవూరు జులై 11 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 1.08 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న కోవూరు సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని శుక్రవారం జిల్లా ట్రెజరీ అధికారి కనకాద్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణం చేపడుతున్న భవన సముదాయాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నెల్లూరులో నిర్మిస్తున్న జిల్లా ఖజానాధికారి కార్యాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, 97 శాతం పనులు పూర్తికావడం జరిగిందన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో సబ్‌ట్రెజరీ కార్యాలయ భవనానికి 1.08 కోట్ల వ్యయంతో నిధులు మంజూరు అయ్యాయని, అయితే స్థలం దొరకక పనులు ప్రారంభం కాలేదన్నారు. అదేవిధంగా పొదలకూరు మండలంలో కూడా 1.08 కోట్లతో సబ్ ట్రెజరీ కార్యాలయ భవనానికి నిధులు మంజూరు అయ్యాయని, బేస్‌మెంట్ స్థాయికి వచ్చి పనులు ఆగి ఉన్నాయన్నారు.త్వరలో ఈ నిర్మాణ పనులు పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఎస్‌టీవో కిరణ్‌కుమార్, రమణరావు, ఉద్యోగులు ఉన్నారు.

## రైతుల్లో మరింత అవగాహన పెంచాలి

**కోవూరు జులై 11 ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ, ఈ క్రాప్ బుకింగ్ , పంటల భీమా తదితర అంశాలపై రైతుల్లో మరింత అవగాహన కల్పించేలా మండల వ్యవసాయాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద అర్హత గల రైతుల వివరాలు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగి వేరే కారణాల మూలంగా ఈ పథకానికి అర్హత పొందని వారు ఈ నెల 13వ తేది లోగా సంబంధిత వివరాలతో రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. కొంతమంది రైతులకు ఆధార్ లింక్ కాకపోవడంతో నిధులు కూడా జమ కాలేదన్నారు. అటువంటి వారు కూడా గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం డ్రోన్స్ కావాలనుకునే రైతులు, గ్రూపు సభ్యులు 2 లక్షలు కడితే వారికి రూ. 10 లక్షలు విలువ చేసే డ్రోన్‌ను ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు ఇన్సూరెన్స్ చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల వలన పంట రష్టం సంబవిస్తే తిరిగి ఆ నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గానూ వరి పంటకు ఎకరాకు 850, వేరుశెనగకు 280 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేరుశెనగ పంటకు సంబంధించి జులై నెల 31 తేది లోగా ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. వరి పంటకు అయితే ఆగస్టు 15వ తేది వరకు గడువు ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించేలా మండల వ్యవసాయాధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు టి. రజని, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో పంచాయతీలు అభివృద్ధి వైపు

**కోవూరు జులై 11 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ పురోగతి సూచిక 2.0పై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై మండల స్థాయి అధికారులకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ ఏ ప్లస్ గ్రేడ్ సాధించి జాతీయ స్థాయిలో పంచాయతీ ఓ గుర్తింపు తీసుకు రావాలన్నారు. గ్రామ పంచాయతీలు సాధించాల్సిన అభివృద్ధి జాతీయ స్థాయిలో అందరూ చూసే విధంగా డాష్ బోర్డులో నమోదు చేయాలని సూచించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమం వలన ప్రతి ఒక్కరిలో సమన్వయం చేసుకుని పంచాయతీలను అభివృద్ధి పథంలో పయనింపజేసేలా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత కలిగిన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ తీసుకోవా లన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో పంచాయతీలను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనేది ఒక ప్రణాళిక రూపంలో రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, స్టేట్ రిసోర్స్ పర్సనర్ ప్రసాద్‌లు పలు విషయాలపై సమావేశంలో పాల్గొన్న వారికి వీడియో ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త -వైద్యం :** ప్రపంచ జనాభా దినోత్సవం పురష్కరించుకుని నెల్లూరులోనిపొదలకూరు రోడ్డు నందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత జెండా ఊపి ప్రారంభించారు. జనాభా పెరుగుదల వలన అనర్థాలు, సురక్షిత మాతృత్వము, వివిధ కుటుంబ నియంత్రణ పద్ధతులపై వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలతో ప్రజలకు అవగాహన, చైతన్యపరుస్తూ పొదలకూరు రోడ్డు నందలి సారాయి అంగడి సెంటర్ నుండి పొదలకూరు రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జేవీఆర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం నినాదమైన ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం దర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరంలపై అర్హులైన దంపతులను గుర్తించి విస్తృత అవగాహన కల్పించాల్సిందిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని త్వరితగతిన గుర్తించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవమయ్యే వరకు పూర్త బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టాల్సిందిగా ఆదేశించారు. బిడ్డ బిడ్డకు కనీసం మూడు సంవత్సరాల వ్యవధి కొరకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను దంపతులు ఆచరించేలా చైతన్యపరచాల్సిందిగా పిలుపునిచ్చారు. తదుపరి డీఎల్ఏటీఓ డాక్టర్ కాదర్ వలి జనాభా పెరుగుదలను అదుపు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల సమతుల్యం గురించి అవగాహన కల్పించారు. డెమో కే కనకరత్నం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ నిష్పత్తి సమతుల్యం, ఆడ పిల్ల పుట్టుక ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డీఎంఓ ఈ.హుస్సేనమ్మ, వైద్యాధికారి డాక్టర్ వీణాభారతి, డిప్యూటీ హెచ్‌ఈఓ వి.వెంకటేష్, ఏఎంఓ వి.నాగార్జున, హెల్త్ సూపర్‌వైజర్లు జయలక్ష్మి, రమణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ కే.వెంకటేశ్వర్లు, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వేణుగోపాల్, కార్యదర్శి జి.శేషయ్య, రూడ్స్ ట్రస్టు అధ్యక్షులు షేక్ రసూల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాని స్మార్ట్‌మీటర్ల బిగింపుపై తుతూ మంత్రంగ సాగిన ప్రత్యేక విద్యుత్ అదాలత్

**కావలి, రూరల్, జులై11, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ దక్షిన ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ కావలి డివిజన్ వారి ఆద్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికపేరుతో శుక్రవారంవిద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు తాళ్ళూరి మాల్యాద్రి మాట్లాడారు.కరంటు చార్జీలు విపరీతంగ పెంచేఆదాని స్మార్ట్ మీటర్లు బిగింపు మద్దతిచ్చే కార్యక్రమం తూతూ మంత్రంగ జరిగిందని లోక్ అదాలత్ ముందు వెల్లడించారు .స్మార్ట్‌మీటర్ల వల్ల కరంటు చార్జీలు విపరీతంగ పెరిగాయని గంటలకొద్దికరంటు తీయడం కావలి డివిజన్‌లో నెలకొందని విమర్శించారు.పెనాల్టీలనుకూడ అద్వాన్నంగ వసూలు చేస్తున్నారని లోక్‌అదాలత్ ముందు తెలియజేశారు. అదాలత్ చైర్‌పర్సన్ ఆవిషయం తమపరిధిలోనిది కాదనడం సరైన చర్య కాదని పేర్కొన్నారు.అదాతల్ అంటే కరంటు సమస్యల్ని పరిష్కరించే వేదికగ వుండాలని ఆదానికి వత్సాసు పలకరాదని సూసించాడు.

## ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు

**కందుకూరు, జులై 11, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వలేటివారిపాలెం చుండి పంచాయతీ కాకర్లపాలెం గ్రామానికి చెందిన బెజవాడ పురుషోత్తం, అమృతమ్మలు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబోతుల అంకయ్య, బోడ రమణయ్య, నల్లబోతుల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

**కందుకూరు, జులై 11, ప్రభాతవార్త :** టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రారం ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం జరిగింది. కళాశాల అర్థశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏడుకొండల నరేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి సంవత్సరం జులై 11వ తేదీన జరుపుకుంటామని, ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతూ జనాభా, లభ్యం అవుతున్న వనరుల మధ్య సమతుల్యత పాటించే విధంగా అవగాహన కల్పించడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా పెరుగుతున్న జనాభా, ఉపాధి అవకాశాలు ఆరోగ్యకరమైన సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్‌బాబు, అధ్యాపకులు లక్ష్మీ, డాక్టర్ ప్రశాంతి, ఫిజికల్ డైరక్టర్ కే.కరుణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జైళ్ల ఆడిట్ కమిటీ చైర్మన్ గా ఇండ్ల శ్రీనివాస్ నియామకం పై హర్షం

**బిట్రగుంట జులై 11 ప్రభాతవార్త:** జాతీయస్థాయిలో జైళ్ళ ఆడిట్ కమిటీ చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఇండ్ల శ్రీనివాసులు ను కేంద్ర ప్రభుత్వం నియమించడంపై కావలి లోక్ అదాలత్ సభ్యులు మరియు నెల్లూరు సెంట్రల్ జైలు సోషల్ ఇంక్యుబేషన్ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ గా పనిచేస్తున్న ఇండ్ల శ్రీనివాస్ కావలి నివాసి అని,జైళ్ళ శాఖకు అంకితభావంతో సేవలందిస్తూ సమర్థవంతమైన అధికారిగా పనిచేసి జాతీయ స్థాయిలో జైల్లో ఆడిట్ కమిటీ చైర్మన్గా కేంద్రం నియమించడం వారి యొక్క నిజాయితీ నిబద్ధత సమర్థవంతమైన అధికారిగా పనిచేయడం వలన కేంద్ర ప్రభుత్వం వారిని నియమించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ అవకాశం ఇచ్చినదని తెలిపారు వారు దేశంలో 25 రాష్ట్రాల్లో కేంద్ర కారాగరాలతో పాటు జిల్లా మరియు సబ్ జైళ్లను ఈ కమిటీ సందర్శించి నివేదిక రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తారని తెలిపారు. కావలి కి చెందిన ఇండ్ల శ్రీనివాస్ జాతీయస్థాయిలో జైల్లో ఆడిట్ కమిటీ చైర్మన్గా నియమించడం కావలికి మంచి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వనాధరావుపేట లో సుపరిపాలన తొలి అడుగు

**బిట్రగుంట జులై 11 ప్రభాతవార్త:** విశ్వనాధరావుపేట పంచాయతీ పరిధిలోని రామస్వామిపాలెం గ్రామం (189వ బూత్)లో ఈరోజు సుపరిపాలన తొలిడుగు కార్యక్రమం జరిగింది. కావలి ఎమ్మెల్యే డి. వి.కృష్ణారెడ్డి సూచనల మేరకు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థుల సమస్యలు, అభి ప్రాయాలు స్వీకరించబడినవి. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా ముందడుగు వేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, శివ కోటయ్య, ఇందుపురు తిరుపతిరెడ్డి, లేళ్లపల్లి సందేశ్ కుమార్,లేళ్లపల్లి గౌతమ్, సిగినం వెంకటేశ్వర్లు, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవ ంతం చేశారు.

## బాలికల గురుకుల పాఠశాలలో జనాభా దినోత్సవం

**కావలి రూరల్, జులై 11, ప్రభాతవార్త :** అంతర్‌జాతీయ జనాభా దినోత్సవ సందర్భంగ కావలి మునునూరులోని ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు విశ్రాంత అధ్యాపకుడు ఎంవి ప్రసాద్‌రావు ఆద్వర్య ంలో పాఠశాల బాలికలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతి దులుగ విశ్రాంత వసతిగృహ సంక్షేమాదికారి షేక్ ఖాదర్‌బాష మీకోసం సేవాసంస్థ వ్యవస్తాపక అధ్యక్షుడు రాయిపాటి దిలిప్‌కుమార్,బాబ్జిలు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. 1987వ సంవత్సరంలో ప్రముఖ విశ్లేషకుడు యకానమిస్ట్ డాక్టర్ కెసి జాచరయ్య ప్రపంచ జనాభా 500 కోట్లకు పెరిగిందని జనాబా నియంత్రణ అవసరమని ఆనాడే చెప్పారన్నారు. ప్రస్తుతం భారతదేశం జనాభ 148 కోట్లకు, ప్రపంచ జనాభా 809 కోట్లు ఆయిందన్నారు.అదిక జనాభా వలన ప్రజలు పేదరికం,ఆహార కొరత,ఆకలి చావులు, అంటు రోగాలు,లింగ వివక్షత, మరెన్నో సమస్యలు తలెత్తు తున్నాయన్నారు.మేదావుల ఆలోచన ప్రకారం జనాభాను నియంత్రించాల్సిన అవసరం వుందని తెలిపారు.ఆహార ఉత్పత్త

## వెంగారెడ్డిపాళెంలో సాయిబాబాకి ప్రత్యేకాభిషేకాలు

**సంగం జులై 11 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ షిర్డిసాయిబాబా సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సైదాపురంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**సైదాపురం, జులై 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బం ది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఏపీ జనాభా 140 కోట్లు పెరిగిపోయిందని, దీని కారణంగా వనరుల లభ్యత కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార అలవాట్లపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ ఎంలు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీ-4లో మాచర్లవారిపాలెంను దత్తత తీసుకున్న ఎన్టీఆర్ గ్రూప్

**తోటపల్లిగూడూరు, జులై 11, ప్రభాతవార్త** పీ4 కార్యక్రమం విజయవంతానికి అధి కారులందరూ సమన్వయంగా పని చేయాలని నెల్లూరు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 300 నివాసాలపై సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తామన్న నాయుడు ఆదికేశవులు రెడ్డి. విద్యార్థులకు విద్యాపరమైన సహకారం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, పేద ఆర్థికాభివృద్ధికి చర్యలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి లబ్ది పొందేలా చైతన్యం చేయడం తదితర బాధ్యతలు చేపట్టనున్న ఎన్టీఆర్ గ్రూప్, ఎన్టీఆర్ గ్రూపు అధినేత నాయుడు ఆదికేశవులు రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. పీ-4 కార్యక్రమంలో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ధనవంతులు ముందుకొచ్చి గ్రామాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరికి పీ 4 కార్యక్రమం అద్భుత నిదర్శనమని సోమిరెడ్డి అన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగుకు విశేషస్పందన

**సంగం జులై 11 ప్రభాతవార్త** సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వెంగారెడ్డి పాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కొనియాడారు. సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ఆయన సుపరిపాలనలో తొలి అ డుగు కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవాదా యశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. 4 వేలు పెన్షన్, తల్లికి వందనం, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్‌లో ఒక్కోక్కటిగా చేసుకుంటు పోతున్నారని ఆయన కొనియాడారు.ఈకార్యక్రమంలో టిడిపినా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు పూర్వవైభవం

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ కూటమి ప్రభుత్వంలో రైతులకు మళ్లీ అనేక పథకాలు అందుబాటులోకి వచ్చాయని, సద్వినియోగం చేసుకోవాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దాతలకు పిలుపునిచ్చారు. తోటపల్లిగూడూరు మండలం పేడూరుకు చెందిన వెలిచర్ల సుకుమార్ నేతృత్వంలోని మోక్షశ్రీ గ్రూపునకు మంజూరైన డ్రోన్‌ను వారికి అందజేసిన సోమిరెడ్డి. డ్రోన్ వినియోగంపై గుంటూరులో 10 రోజుల పాటు శిక్షణ పొందిన సుకుమార్‌ను అభినందించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శృతి.

## వీబీఆర్‌ను ఘనంగా సత్కరించిన ముస్లిం పార్టీ నేతలు

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు నగర ముస్లిం మైనార్టీ నేతలు వే మిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. బారా సాహిద్ దర్గా రొట్టెల పండుగ దిగ్విజయంగా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అందుకు సహకరిం చిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా ఆయనకు దర్గా గంధ ప్రసాదాన్ని అందజేసి అల్లా ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేట్, 3వ డివిజన్ చైర్మన్ షేక్ భాషా, దర్గా కమిటీ సభ్యులు షఫీ, గయాజ్ షమీం, వెంకటేశ్వర్లు యాదవ్, కెవిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపైకి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న క్షమాపణ చెప్పాలి

### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి బుచ్చిలో కొవ్వుత్తులతో మహిళల ర్యాలీ

**బుచ్చి జులై 11 ప్రభాతవార్త** మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ డిమాండ్ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులో కొవ్వుత్తులతో జరిగిన నిరసన ర్యాలీలో ఆమె మాట్లాడుతు ఉన్నత మైన విలువలు కలిగిన స్రీమూర్తి మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపైన లేని పోని వ్యాఖ్యలు చేయడం తగదని ఆమె విమర్శించారు. స్త్రీ కన్నీరు పెడితే వినాశనం తప్పదని అన్నారు. ద్రౌపది కన్నీరు పెడితే కురుక్షేత్రం జరిగింది..... రామయాణంలో సీతమ్మ కన్నీరు పెడితే లంకకే చేటు వచ్చింది. స్త్రీమూర్తులను ఎప్పుడు తూలనాడకూడదని ఆమె హితవు పలికారు. అనంతరం కౌన్సిలర్ అందె ప్రత్యూషా మాట్లాడుతు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపైన సభ్య సమాజం తలదించుకునేలాగా మాట్లాడడం సరికాదని ఆమె హితువు పలికారు. వైసిపి హయాంలో నేను కౌన్సిలర్‌గా ఒక్క పనిచేయలేకపోయానని ఆమె విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నాయకత్వంలోమా వార్డులో త్రాగునీటి సమస్య యుద్ధ ప్రాతి పదికన చేశానని ఆమె తెలిపారు. అనంతరం టిడిపి నాయకురాలు సుమలతా మాట్లాడుతు ఉన్నత మైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపైన విమర్శలు చేస్తే ఖండించాల్సింది బోయి వైసిపి మహిళలు ప్రసన్నకుమార్‌రెడ్డికి మద్దతు పలకడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ప్రసన్నకుమార్‌రెడ్డి కి మహిళంటే చిన్న చూపు అని ఆమె విమర్శించారు. అనంతరం మైనార్టీ నాయకు రాలు షేక్. పర్వీనా మాట్లాడుతు మా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పైన ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి , మోర్ల మురళీ ,కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, వింజం రామానాయుడు,ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా, దొడ్ల కోదండరామిరెడ్డి, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, చిలకా బాలకుమార్ ,తాళ్ళ నరసింహస్వామి, కిషోర్, మైనార్టీ నాయకులు అక్తర్,షబ్బీర్,సుబాన్, కావలి వెంకటేశ్వర్లు, తాళ్ళ నరసింహస్వామి కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి, ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, పలువురు టిడిపి నాయకులు,మహిలు పాల్గొన్నారు,

## అందరి సమిష్ట కృషి వల్లే బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతం

### - మంత్రి నారాయణ కృషితోనే రొట్టెల పండుగ విజయవంతం కమిటీ సభ్యుల వెల్లడి
### - దర్గాకు విచ్చేసిన భక్తులకు అన్ని సౌకర్యాల కల్పించిన మంత్రి నారాయణకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు
### - శాలువాతో ఘనంగా సన్మానం

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిలను క్యాంపు కార్యాలయంలో గంధ నిర్వాహకులు సయ్యద్ గయాజ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వంలో ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా లక్షల్లో భక్తులు విచ్చేశారని ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మంత్రి నారాయణ సూచనల మేరకు విజయవంతం చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు పవిత్ర గ్రంధాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రొట్టెల పండుగలో దర్గా కార్యవర్గం ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా మంత్రి నారాయణ చేసిన సేవలను వారు కొనియాడారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఆ అల్లా దయతో మంత్రి నారాయణ నిండు నూరేళ్లు సుఖంగా ఉండాలని వారు కోరారు. మూడవ డివిజన్ మాజీ చైర్మన్ షేక్ భాషా, కార్యవర్గ కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, దర్గా కమిటీమెంబర్లు షమీమ్, షఫీ, టీడీపీ నేతలు వెంకటేశ్వర్లు యాదవ్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహర్దశ దిశగా ముత్తుకూరు పంచాయతీ

### - పీ4 కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న అదానీ కృష్ణపట్నం పోర్టు
### - అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, ముత్తుకూరు గ్రామ నాయకులతో సమీక్ష
### - నిర్ణీత కాలపరిమితితో పనులు పూర్తి చేయాలని నిర్ణయం

**ముత్తుకూరు, జులై 11, ప్రభాతవార్త** ముత్తుకూరులో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను గాడిలో పెట్టడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.శుక్రవారం అభివృద్ధిపనులపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, ముత్తుకూరు గ్రామ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహింఆరు. ఈ సందర్భంగా వారుప్లాస్టిక్ రహిత ముత్తుకూరును తీర్చిదిద్దే బాధ్యత తమదని పోర్టు ప్రతినిధులు పేర్కొన్నారు. ముత్తుకూరుతో పాటు కృష్ణపట్నం, గోపాలపురంల అభివృద్ధి బాధ్యత తమదేనని అదానీ కృష్ణపట్నం పోర్ట్ పేర్కొన్నారు. డంపింగ్ యార్డు, స్టేడియం, కళ్యాణమండపం నిర్మించే ప్రాంతాలతో పాటు వసతులు కల్పించాల్సిన శ్మశానాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి, అదానీ కృష్ణపట్నం పోర్టు కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ కేఎం రామ్, సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, అధికారులు, ముత్తుకూరు నాయకులు పరిశీలించారు. పనుల వేగవంతానికి అధికారులు, పోర్టు ప్రతినిధులు, స్థానిక నేతలతో కమిటీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆలోచనలతో చేపట్టిన పీ4 కార్యక్రమం అద్భుత ఫలితాల దిశగా సాగుతోందన్నారు. 20 వేల మందికి పైగా జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని దత్తత తీసుకోవడంతో పాటు కృష్ణపట్నం, గోపాలపురం అభివృద్ధి బాధ్యత చేపట్టిన అదానీ కృష్ణపట్నం పోర్టు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ముత్తుకూరులో స్టేడియం, డంపింగ్ యార్డ్ నిర్మాణం, శ్మశానం అభివృద్ధి, సోలార్ లైటింగ్ ఏర్పాటుపై పోర్టు ప్రతినిధులతో కలిసి అధికారులతో చర్చించామన్నారు. వైసీపీ పాలనలో ముత్తుకూరులో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ధనార్జనే ధ్యేయంగా ప్రణాళిక రహితంగా నిర్మించిన డ్రైన్లు నిరుపయోగంగా మారాయన్నారు. మురుగునీరు ఎక్కడికక్కడ పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు అదానీ కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ముందుకొచ్చిందని చెప్పారు. భూములు అప్పగిస్తే డంపింగ్ యార్డు, స్టేడియం నిర్మాణ పనులు వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. శ్మశానం అభివృద్ధి పనులను కూడా వెంటనే చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కోవూరులోని శ్మశానాన్ని మోడల్‌గా తీసుకుని అభివృద్ధి పనులు చేసే సన్నాహాల్లో చేస్తున్నామన్నారు.. అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు పోర్టు ప్రతినిధులు, అధికారులతో పాటు ముత్తుకూరు వాసులతో కలిసి కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని, డంపింగ్ యార్డులోని చెత్తను లేటెస్ట్ టెక్నాలజీతో ప్రాసెస్ చేస్తామని పోర్టు ప్రతినిధులు వెల్లడించారు. కృష్ణపట్నం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నిధులు రూ.5 కోట్లతో రెండు ఎకరాల్లో కళ్యాణ మండపం నిర్మించబోతున్నామని, పీ4 కార్యక్రమంలో భాగంగా అదానీ కృష్ణపట్నం పోర్టు, (సెంబ్ కార్ప్) కంపెనీలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని 10 గిరిజన కాలనీలను పామాయిల్ ఫ్యాక్టరీలు దత్తత తీసుకునేలా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. చంద్రబాబు నాయుడి ఆకాంక్షలకు అనుగుణంగా అందరూ పనిచేస్తున్నారని, పీ4 ఫలితాలను త్వరలోనే చూడబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నేల మల్లికార్జున యాదవ్ అదానీ పోర్ట్ ఫౌండేషన్ హెడ్ రాకేష్ రంజన్. మృత్యుంజయ రాము మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈదురు రామ్మోహన్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, రాగాల శివకృష్ణ కృష్ణపట్నం దేవస్థాల చైర్మన్ మావిడాల శ్రీనివాసులు, అక్కయ్య ఏడుకొండలు, షఫీ ఉల్లా. శంకర్, పెళ్లకూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయాలంటే కూటమి ప్రభుత్వానికే సాధ్యం: ఎమ్మెల్యే

**విడవలూరు, జూలై 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా విడవలూరు మండలం ముదివర్తి, అన్నారెడ్డి పాళెం, అలగానిపాడు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటిటికెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలకు తెలిపారు. అదేవిధంగా స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు అందని వారి సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగష్టు 15 నుంచి అమలు చేయనున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పల్లెపండుగ పేరిట రాష్టాన్ని గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా విధానంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. మెగా డిఎస్సి ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారని దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మెరుగవుతుందన్నారు. ఆటో డ్రైవర్లను కూడా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ రద్దుతో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. మన మంతా చంద్రబాబు నాయుడు వర్గం పార్టీ నాయకులు ఐకమత్యంగా వుండాలని ఆమె హితోపదేశం చేస్తూ కోవూరు నియోజకవర్గ టిడిపిలో వర్గాలు లేవని వున్నది ఒకే వర్గం అందరూ ముఖ్యమంత్రి వర్గమేనన్నారు. కార్యకర్తే అధినేత అన్న మంత్రి లోకేష్ నినాదాన్ని ఆచరణలో అమలు చేసి కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నాయకుల పట్ల టిడిపి అధినాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో తన విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అండగా నిలబడి స్పందించిన విషయాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో కోవూరు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ అచ్యుత్ రెడ్డి, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణచైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీహరి రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అన్నారెడ్డిపాలెం అయ్యప్ప, షేక్ రఫి, ఇమాం బాషా, కృష్ణ పాల్గొన్నారు.

## ఏపీడీహెచ్‌ఓ నూతన కార్యవర్గం

**నెల్లూరు, జులై 11, ప్రభా తవార్త- వైద్యం** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిగా కాకినాడ జిల్లాలో పని చేస్తున్న దొడ్డిపట్ల కృష్ణ శేఖర్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టీఏఎన్ఎల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారినిగా ఈస్ట్ గోదావరి జిల్లాలో పని చేస్తున్న పి.సత్యవతిని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, ఎగ్జిట్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకరరావు, రాష్ట్ర ట్రెజరర్ నున్న హరిప్రసాద్‌లు శుక్రవారం తెలియజేశారు. అసోసియేషన్ డిమాండ్ల సాధనలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్లిపట్ల కృష్ణశేఖర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సత్యవతి, ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ పి.సత్యవతి తెలియజేశారు.గౌరవ మహిళా విభాగం అధ్యక్షురాలు సరోజిని, రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ బేగం, జాయింట్ సెక్రటరీలు అనురాధ, లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 231 కోట్ల ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల విడుదలకు మార్గం సుగమం

### - రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో ఇది వరకు 100 కోట్లు విడుదల- కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త- వైద్యం** ఉపాధి నిధుల సాధనలో సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి బీద ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేగా కమిటీ సభ్యులు గురుమూర్తి, సుభాషిణి, కి.శే పేరయ్య కృషిణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 2014-19 మధ్య కాలంకి సంబంధించి ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామం. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల బిల్లులు మంజూరు కాకుండా తదనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్ష పూరితంగా నిలిపివేసింది. ఎటువంటి కోర్టు కేసులు, విజిలెన్స్ ఎంక్వైయిరీలు లేకుండా 331 కోట్ల రూపాయల పెండింగ్ నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం గత మంత్రిమండలిలో ఆమోదం తెలిపింది. 231 కోట్ల రూపాయలు విడుదలకు అవకాశం లేకుండా గత ప్రభుత్వం కుట్ర పన్ని అడ్డుకోవడంతో కూటమి ప్రభుత్వం తొలి దశలో 100 కోట్లు మాత్రమే విడుదల చేసింది. నాడు హైకోర్టును ఆశ్రయించి, బిల్లుల మంజూరుకు అనుకూల తీర్పు తెచ్చుకున్నా, నాటి వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు పంపి అడ్డుకుంది. నాటి వైసీపీ ప్రభుత్వ వికృత చర్యల వల్ల ఉపాధి హామీ పనులు చేపట్టిన వేలాది మంది అప్పుల ఊబిలో కూలిపోయారు. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనంతరం అది కారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బకాయిలపై దృష్టి సారించి నిధుల విడుదలకు ప్రయత్నం చేయగా అప్పటికే క్లోజ్డ్ లో ఉన్న 4,22,633 పనులలో 3,52,788 పనుల బిల్లుల విడుదలకు కేంద్రం సమ్మతించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిల్లుల మంజూరు కొరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ ఇప్పటికి అనుమతులు పొందగలిగాం. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు కొన్ని రోజుల క్రితం ఆన్ గోయింగ్‌లో ఉన్న పనులకు 100 కోట్ల పెండింగ్ ఉపాధి నిధులను విడుదల చేసింది. క్లోజ్డ్‌లో ఉన్న పనులకు మరి కొన్ని రోజుల్లో మరో 231 కోట్ల నిధులు విడుదల కానున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులకు మ్యాచింగ్ గ్రాంటు గా ఇవ్వాల్సిన 221 కోట్ల నిధులను త్వరలో విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం సిద్ధంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సాధించిన ఈ నిధుల మంజూరు విజయ వంతో కక్ష సాధింపు చర్యలు ఎల్లకాలం సాగవని మరోసారి రుజువైంది.

## కృష్ణచైతన్యలో ఆర్మీలో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

**నెల్లూరు,జులై11 ప్రభాతవాం-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం 2వ ఆంధ్ర ఈఎంఈ,ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో భాతరసైన్యంలో చేరాలనుకునే విద్యార్థులకు,ఎన్‌సిసి క్యాడెట్స్‌కి ఉపాధి అవకాశాలు, వాటిని అందిపుచ్చుకునే విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయ డైరెక్టర్ కల్నల్ రాజత్ సువర్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత సైనంలో వివిధ విభాగాల్లో అనేక ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థి దశ నుండే దేశ సేవ చేయ్యాలకునే వారికి అగ్నీ వీర్స్ ఎంపిక ముఖ్యమన్నారు. యువతలో దేశభక్తి, ఆర్మీలో చేరేందుకు ప్రేరణ వంటివి కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ అవసరమన్నారు. అనంతరం వివిధ కళాశాలల నుండి ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎన్‌సిసి అభ్యర్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాదానలను ఇచ్చారు. ఈ అవగాహన సదస్సు నిర్వహణకు అన్నీ విధాల తమకు సహకరించిన కృష్ణచైతన్య విద్యాసంస్థల యాజమాన్యాన్ని వారు ఈ సందర్భంగా అభినందించారు. ఎల్‌టి కల్నల్ ఎన్.దినేష్ ఎస్ఎం. కళాశాలల డీన్ సుధారాణి, ప్రిన్సిపాల్ నాగయ్య, ఎన్‌సిసి అధిక